

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 21 జూన్ 2024

# సమగ్రంగా... సవివరంగా... సముచితంగా

* ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాఖలవారీ సమీక్ష సమావేశాలు
* శాఖాపరమైన విషయాలు అవగాహనపరచుకుంటూ... ప్రాధాన్యాంశాలు నోట్ చేసుకుంటూ సాగిన సమావేశాలు
* ఉన్నతాధికారులకు సముచిత గౌరవం ఇస్తూ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల పరిశీలన
* శాఖలపై తన ఆలోచనలను ఆవిష్కరించిన శ్రీ పవన్ కళ్యాణ్
* పంచాయతీల్లో పారదర్శక పాలన... మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టీకరణ
* అటవీ సంరక్షణకు చట్టాలు కఠినంగా అమలు... పర్యావరణ పరిరక్షణపై దిశానిర్దేశం
* రోజుకి 10 గంటలు చొప్పున సమీక్షలు, సమావేశాలు నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి



శతఘ్ని న్యూస్: ఒక దాని తర్వాత మరొకటి... తన శాఖల పని తీరును వినమ్రంగా, వివరంగా అధికారులను అడిగి తెలుసుకుంటూ, శాఖల స్వరూపం, వాటి పనితీరును అర్థం చేసుకుంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమీక్ష సమావేశాలు సాగుతున్నాయి. శాఖాపరమైన సమీక్షలు అంటే గణాంకాలు వినడం, శాఖలపై లక్ష్యాలను నిర్దేశించి మళ్లీ కలుద్దాం అని చెప్పడం కాకుండా, కాస్త సమయం ఎక్కువ తీసుకుంటూనే శాఖల సమగ్ర పని తీరు మీద ఆయన దృష్టి సారించారు. బుధవారం ఉదయం బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుంచి ఆయనకు కేటాయించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల పని తీరును పూర్తి స్థాయిలో తెలుసుకున్నారు. రోజుకు 10 గంటల చొప్పున సమీక్షలు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్థానిక సంస్థల పాలన, మౌలిక వసతుల కల్పన, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ఆలోచనలను వెల్లడించారు.

* కూలంకషంగా చర్చలు

క్షేత్రస్థాయిలో ప్రజలకు శాఖాపరంగా అందుతున్న ప్రయోజనాలు, ఆయా శాఖల్లోని అసలు వాస్తవాలను లోతుగా వెళ్లి సమీక్ష చేయడంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు కృతకృత్యులయ్యారు. రెండు రోజుల్లో సుమారు 20 గంటల పాటు ఏకధాటిగా ఆయన సమీక్షలు చేస్తూ అన్ని శాఖలపై పట్టు సాధించే దిశగా తొలి అడుగులు దిగ్విజయంగా వేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, శాస్త్ర, సాంకేతిక శాఖల కీలక బాధ్యతలు తీసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు... బాధ్యతలు తీసుకున్న నిమిషం నుంచే శాఖల పనితీరుపై దృష్టి సారించారు. శాఖల పనితీరును, క్షేత్రస్థాయిలోని వాస్తవాలను ఆసాంతం వింటూ వాటిలోని సందేహాలను అడిగి తెలుసుకుంటున్నారు. తనకు స్వతహాగా తెలిసిన అంశాలను అధికారుల వద్ద ప్రస్తావిస్తూ శాఖల్లోని విషయాలను లోతుగా అధ్యయనం చేస్తున్నారు.



* జిజ్ఞాసతో కూడిన సమీక్షలు

విద్యార్థిలా అన్నీ తెలుసుకుంటాను... మీరు బోధించాలి అని తొలి సమీక్షలోనే – పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు. తాను చేపట్టిన శాఖల్లోని విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస, అవగాహన సాధించాలనే పట్టుదల ఆయనలో కనిపించాయి. శాఖలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఉన్న ఆలోచనలు, ప్రజా ప్రయోజనాన్ని కాంక్షిస్తూ చెప్పిన మాటలు ఉన్నతాధికారులను సైతం ముగ్ధులను చేస్తోంది. అదే సమయంలో శాఖాపరంగా సూటిగా ప్రశ్నలు వేసి విషయాలు రాబట్టడం గమనార్హం. తన ఆలోచన సరళిని పంచుకుంటూ, దానికి అనుగుణంగా గ్రామీణ వ్యవస్థలో పూర్తిస్థాయి అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, అటవీ చట్టాలను ఉదహరిస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు శాఖల్లోని పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. చట్టాలకు అనుగుణంగా, వాటిని దృష్టిలో ఉంచుకొని పాలన ముందుకు సాగాలని, చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పని చేద్దామని మార్గదర్శకం చేస్తున్నారు. ప్రతి అంశం పూర్తిగా చట్ట పరిధిలో ఉండేలా సమష్టిగా పని చేద్దామని స్పష్టం చేస్తున్నారు.

* రక్షిత మంచి నీరు... రహదారి కల్పన

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రక్షిత మంచి నీటి సరఫరా చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి వేయించి నీటిని సరఫరా చేయడం కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని పని చేయాలని స్పష్టంగా చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలకు రోడ్డు అనుసంధానం మెరుగుపడాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికతో రావాలని ఆదేశించారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు, గ్రూప్ 1, 2 అధికారులను గౌరవిస్తూ శాఖల్లో తనకు తెలియని విషయాలు ఉంటే, తన దృష్టికి తీసుకురావాలని దానికి అనుగుణంగానే ముందుకు వెళ్దామని చెబుతున్నారు. దాదాపు శాఖల్లోని అన్ని విషయాల మీద అధికారులు చేస్తున్న ప్రజెంటేషన్ ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆసక్తిగా పరిశీలించారు. తన సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. దీంతో శాఖలపై చాలా కాలం తర్వాత సమీక్షలు సంతృప్తిగా సాగాయని భావన వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, గ్రామీణ వ్యవస్థ ప్రస్తుత పరిస్థితిని కూలంకషంగా సమీక్ష చేస్తున్నారు. గురువారం ఉదయం గ్రామీణాభివృద్ధి శాఖలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ తీరు, క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ పరిస్థితిని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

* గ్రామ సభల నిర్వహణ పరిస్థితులపై ఆరా

పంచాయతీల్లో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సభల నిర్వహణ ప్రొటోకాల్ అనుసరించి జరిగేలా చూడాలని చెప్పారు. సోషల్ ఆడిట్ వివరాలను పక్కాగా నమోదు చేయాలని, అప్పుడే సభల నిర్వహణ పక్కగా ఉంటుందని చెప్పారు. మొదటిరోజు సమీక్షలో భాగంగా పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం సందర్భంగా గ్రామ పంచాయతీలకు రావాల్సిన సీనరేజ్ ఛార్జీలు, వాటి వసూళ్ల తీరుపై ఆరా తీశారు. ఏ మేరకు వసూలు అవుతున్నాయో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలకు పూర్తిస్థాయిలో దక్కేలా అధికారుల పనితీరు ఉండాలని, ఆ నిధులు ఎలా ఖర్చు అవుతున్నాయో కూడా పర్యవేక్షణ పక్కగా జరపాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పంచాయతీల ఆర్థిక పరిస్థితి, అక్కడ నిర్వహించాల్సిన అభివృద్ధి పనులు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఎంత మేర పెండింగ్ ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అవసరం అయితే నిధుల విడుదలకు సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మాట్లాడదామని అధికారులకు చెప్పారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మేజర్, మైనర్ పంచాయతీల్లో ప్రాధాన్యత అంశాలను మొదటగా గుర్తించి వాటిపై పనిచేద్దామని చెప్పారు. ఎప్పటికప్పుడు సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశమయితే అసలు వాస్తవాలు తెలుస్తాయని ఈ దిశగా ఆలోచన చేయాలని చెప్పారు.

* గతంలో తన దృష్టికి వచ్చిన విషయాలపై ఆరా

గతంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సర్పంచుల సమావేశంలో అలాగే గ్రామాల అభివృద్ధిపై జరిగిన పలు సమావేశాల్లో ఆయన దృష్టికి వచ్చిన విషయాలను అధికారులను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నారు. అధికారులు చెబుతున్న అన్ని విషయాలను వింటూ.. వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకుంటున్నారు.

కొనసాగింపు 2వ పేజీలో...

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 21 జూన్ 2024




సచివాలయాలపై గ్రామ సర్పంచులకు ఆజమాయిషి లేని విషయాలను, సచివాలయ వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా ఉందా..? అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీల్లో వీధి దీపాలు లేకపోవడం, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడానికి గల కారణం, గ్రామీణులకు రక్షిత మంచినీరు పూర్తిస్థాయిలో అందించేందుకు ముందున్న దారులు వెతకాలని, దీనిపై నివేదికలు సిద్ధం చేసి తన ముందు ఉంచాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు శాఖాధిపతులకు చెప్పారు. నివేదికలు సిద్ధమైన తరువాత వాటి అమలుకు ఎలాంటి ప్రణాళికతో పనిచేయాలి అనేది నిర్ణయిద్దామని సూచించారు.

*** అటవీ శాఖపై ప్రత్యేక దృష్టి**

కీలకమైన అటవీశాఖపై సమీక్ష సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం ఎంత? పెంపుదలకు అటవీ శాఖ చేసిన ప్రయత్నం ఎంత? ఎందుకు రాష్ట్రంలో అడవులు క్రమంగా క్షీణిస్తున్నాయన్న విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తుపాన్ల నుంచి తీరాన్ని రక్షించే మడ అడవులు ధ్వంసం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాటి సంరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మడ అడవులు ధ్వంసం చేసే వారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల రక్షణ, పెంపుదలకు కట్టుబడి పనిచేయాలని వాటి కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్ రూపొందించాలని ఆ శాఖ అధికారులకు ప్రత్యేకంగా చెప్పారు. పర్యావరణ సంబంధిత అంశాలపై సంగ్రంగా చర్చించారు.

*** ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం**

గురువారం ఉదయం ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ విభాగంతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమావేశమయ్యారు. శాఖల్లో చేయాల్సిన పనులు, వాటికి కావాల్సిన నిధుల గురించి అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరాలను అందించారు. పనులను ప్రాధాన్య పద్ధతిలో పూర్తి చేసేందుకు వాటిని విభజించాలని, తర్వాత అవసరం అయ్యే పనులు ప్రజలకు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. వీటిని ప్రత్యేకంగా గుర్తించి నివేదిక రూపంలో ఇవ్వాలని కోరారు. పెండింగ్ బిల్లులు, మధ్యలో ఆగిపోయిన ఇంజినీరింగ్ పనుల మీద అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరాలను సమర్పించారు. సాయంత్రం శాస్త్ర, సాంకేతిక శాఖాధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై మరింత ఆసక్తి కలిగించడానికి అధికారులు తగిన విధంగా ప్రదర్శనలు, పోటీలు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రస్తుతం శాఖ పని తీరు, శాఖ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని కలిగించేందుకు, భవిష్యత్తులో అవసరం అయ్యే కొత్త టెక్నాలజీపై మక్కువ పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. రెండు రోజులుగా వరుసగా చేసిన సమీక్షలు ఆయా శాఖల అధికారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా చాలా కాలం తర్వాత శాఖల ప్రగతి, జరిగిన పనులు, చేయాల్సిన అభివృద్ధిని అమాత్యుడికి తెలియజేసే అవకాశం వచ్చినందుకు ఆయా శాఖాధికారుల్లో ఆనందం కనిపించింది. ఉప ముఖ్యమంత్రి హోదాలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు కనబరిచిన ఆసక్తి, చేసిన సూచనలు మిన్నగా ఉన్నాయనే భావన అందరిలో కలిగించింది.

# గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంచుదాం

* 2047 విజన్ డాక్యుమెంటుకు అనుగుణంగా పని చేద్దాం
* ప్రతిభ ఉన్న వారిని తగిన విధంగా ముందుకు తీసుకువెళ్దాం
* ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులు పని చేయాలని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. తనకు కేటాయించిన శాఖలపై వరుస సమీక్షల్లో భాగంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం సాయంత్రం రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విజన్ 2047కు అనుగుణంగా భవిష్యత్ ఇన్నోవేషన్ కు అనుగుణంగా పిల్లలను తగిన నైపుణ్యవంతులుగా తీర్చే దిద్దే ప్రయత్నం వేగంగా సాగాలని స్పష్టం చేశారు. పిల్లలకు శాస్త్ర సాంకేతిక అంశాలపై ఆసక్తి కల్పించడంపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల్లో చాలా ప్రతిభ ఉంటుందని దానిని వెలికితీసేలా భారీ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని సూచించారు. పిల్లలను పూర్తి స్థాయిలో నైపుణ్యవంతులుగా తయారు చేయడమే కాకుండా వారు శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరం అయిన ప్రోత్సాహం అన్ని విధాలుగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు పూర్తి స్థాయిలో జరగాలని దీనివలన రాబోయే తరాల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుందని చెప్పారు. శాఖపరమైన అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాజమండ్రి ఎస్ఆర్ఎస్సీ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని అధికారులు తెలిపారు. కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువద్దామని ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు.

# గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

★ ఉపాధి హామీ నిధులు సద్వినియోగం కావాలి
★ నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్
★ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ అధికారులతో రెండున్నర గంటలపాటు సమీక్ష




శతఘ్ని న్యూస్: ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు. సుమారు రెండున్నర గంటలసేపు సమీక్ష సమావేశం సాగింది. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, నిధుల దుర్వినియోగం జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు, అందుకు సంబందించిన వివరాలను తెలియ చేశారు. క్షేత్రస్థాయిలోజరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనుల పురోగతి, నిధులు ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబంధించిన కేసులను వివరించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉపాధి హామీ పథకంలో నిధులను సద్వినియోగం చేసుకొంటేనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవచ్చు అనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్ ను అనుసరించి ఓ పద్ధతి ప్రకారం నిర్వహించాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పక్కాగా ఉండాలని ఆదేశించారు.

# శతఘ్ని న్యూస్


జనగళమే మా గళం

శుక్రవారం, 21 జూన్ 2024


## పర్యాటక శాఖ మంత్రిగా కందుల దుర్గేష్ బాధ్యతల స్వీకరణ





శతఘ్ని న్యూస్: రాష్ట్ర పర్యాటక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా శ్రీ కందుల దుర్గేష్ గారు ఈ రోజు సాయంత్రం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. రూ.2.31 కోట్లతో 10 టూరిజం బోట్ల కొనుగోలుకి సంబంధించిన ఫైల్ మీద తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అభినందనలు తెలిపారు. జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, టీడీపీ నేతలు హాజరై అభినందలు అందించారు.

## ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్లను కలిసిన జనసేన శ్రేణులు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)ని కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామ జనసైనికులు ఆయన క్యాంపు కార్యాలయం ఐ.పోలవరం మండలం మురమళ్లలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. చెయ్యరు గ్రామ ఉపసర్పంచ్ జనసేన నాయకుడు త్సవటపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఎమ్మెల్యే సుబ్బరాజును కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గతంలో కంటే జనసేన నాయకులు తన గెలుపు కోసం కృషి చేశారని చెయ్యేరు గ్రామంలో 1500 మెజార్టీ చూపించడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబును కలిసిన వారిలో వార్డ్ మెంబర్ కాయల బలరాం, బసవ మురళి త్సవటపల్లి మణికుమార్, ఏడిద సూరిబాబు, నంద్యాల సురేంద్ర, కనకాల నాని, అడపా రాము, కంకిపాటి బాబి నంద్యాల తాతకాపు, కర్రి లావరాజ్, బొక్క జై రమేష్, నంద్యాల సాయి, త్సవటపల్లి పార్ధసారథి, కానూరు ప్రకాష్, గోదసి నాయుడు ఉన్నారు.

## కార్మికునిలా పనిచేస్తా: కార్మిక శాఖా మంత్రి సుభాష్

శతఘ్ని న్యూస్: కార్మికులకు అందుబాటులో ఉంటూ అన్ని శాఖలను సమన్వయ పరచి ఒక కార్మికునిలా పనిచేస్తానని కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తొలిసారిగా తన ఛాంబర్ లో ప్రవేశించిన అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కార్మికులకు ఉపయోగపడే 13 చట్టాలని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో నాలుగు ఇఎస్ఐ హాస్పిటల్స్ ఉన్నాయని వాటిపట్ల జగన్ సర్కార్ నిర్లక్ష్యం వహించిందన్నారు.



## టీ షాపులకు గాజు గ్లాసులు పంపిణీ చేసిన జనసేన మండల అధ్యక్షురాలు: ఆగూరు మని

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మండలం, నర్సిపురం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలు తెలియజేస్తూ మరియు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నర్సిపురం గ్రామంలో ఉండే టీ షాప్ లకి గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాతా విశ్వేశ్వరరావు, దొగ్గ కృష్ణ, తాన చిన్న, కర్రి మణికంఠ, తెర్లి లక్ష్మణ్, అప్పలరాజు, గున నర్సింగ్, మాచర్ల శేఖర్, సాయి, నూకరాజు, జంబాడ శంకర్, బొండపల్లి చంద్ర, ప్రసాద్, సాయి, మహేష్, గణేష్, దిలీప్, శశి, రమేష్, జగదీష్, అఖిల్, ప్రవీణ్, శివ తదితర కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## శ్రీమతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శతఘ్ని న్యూస్: గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ప్రజా క్షేత్రంలో స్థానిక సంస్థల ప్రతినిధిగా, చట్ట సభల సభ్యురాలిగా, గవర్నర్ గా... మన దేశ రాష్ట్రపతిగా శ్రీమతి ద్రౌపది ముర్ము గారు ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకం. శ్రీమతి ద్రౌపది ముర్ము గారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ రెండు సంతకాలతో అభివృద్ధికి బాటలు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు తనకు ఇష్టమైన శాఖలు అప్పగించి రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దోహదపడ్డారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, గ్రామీణ తాగునీటి సరఫరా, శాస్త్ర సాంకేతికశాఖల మంత్రిగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతోభివృద్ధి చెందనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజల కోసం అందరి సహకారంతో త్రికరణ శుద్ధితో పనిచేసి పథకాల ఫలాలు అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసే దస్త్రంపై ఆయన మొదటి సంతకం, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి సంబంధించిన మరో దస్త్రంపై రెండో సంతకం చేసి అభివృద్ధికి బాటలు వేశారని వెల్లడించారు. వైసీపీ పాలకులు అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, రైతులనూ తీవ్రంగా నష్టపరిచారని బాలాజి దుయ్యబట్టారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ వేసే పరిస్థితి లేదన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో విధ్వంస పాలన సాగిందని, అడుగడుగునా అరాచకం రాజ్యమేలిందని. ఐదేళ్ల నరకానికి, ప్రజలు పడుతున్న సమస్యలకు ఇక చెక్‌పడిందన్నారు. గాంధీజీ కలులు కన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు పడనున్నాయని వెల్లడించారు. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని. కక్ష కట్టినట్లు కొన్ని పథకాల అమలులో అలవిమాలిన నిర్లక్ష్యం చూపిందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, కీలకమైన గ్రామీణాభివృద్ధి శాఖను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు కేటాయించడంపై తమకు మేలు జరుగుతుందని ఉపాధి హామీ కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 21 జూన్ 2024






## ప్రభుత్వ విద్యా కానుకల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నర్సాపురం పట్టణంలోని 15 వార్డు పీచుపాలెం మున్సిపల్ హైస్కూల్, 24వ వార్డు రుస్తుంబాద కొత్తపల్లి సుబ్బారాయుడు మున్సిపల్ హైస్కూల్లో జరిగిన ప్రభుత్వ విద్యా కానుకల పంపిణీ కార్యక్రమానికి నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, మున్సిపల్ చైర్మన్ బర్రి శ్రీ వెంకటరమణ, కమిషనర్ డాక్టర్ కేవీ రావు, ఎంఈఓ పుష్పరాజ్యం, పలువురు కౌన్సిలర్స్, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాస్ కి అభినందనలు తెలిపిన ఎస్.కోట జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి ఎస్.కోట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, కొత్తవలస మండల జనసేన నాయకులు మల్లువలస శ్రీను తదితరులు పల్లాను గాజువాక టీడీపీ పార్టీ ఆఫీసులో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ నిలుపుదల ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా రైతులకు సాగు నీరు అందించుట, ఎస్.కోట నియోజకవర్గము విశాఖ పార్లమెంట్ జిల్లాలో విలీనం చేయుటగురించి వారు పల్లా శ్రీనివాస్ తో చర్చించారు.

## రైతులకు విత్తనాల పంపిణీ



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం, మారేడుమిల్లి మండలం, డివి కోట పంచాయతీ డివి కోట రైతు భరోసా కేంద్రంలో 2024 జూన్ ఖరీఫ్ సీజన్ రావడం వలన నూతనంగా ఏర్పడినటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ముందస్తుగానే రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కే వెంకటేశ్వర్లు జనసేన మండల అధ్యక్షులు మల్ల దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గురుకు శేష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బి. అప్పాజీ, మండల ఉపాధ్యక్షులు కర్రీ సన్యాసి రెడ్డి, మండల కార్యదర్శి కత్రం సోమరాజు తదితరులు పాల్గొన్నారు. సున్నంపాడు పంచాయతీ సున్నంపాడు రైతు భరోసా కేంద్రంలో 2024 ఖరీఫ్ సీజన్ కి రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోడియం శ్రీనుబాబు, యూనిట్ ఇంచార్జ్ అందాల సూర్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు కంగలకన్నపుదొర, పోడియం కన్నపుదొర, వార్డ్ మెంబర్ కంగల నూకలమ్మ, సీనియర్ కార్యకర్తలు కురసం బాపన్న దొర, కుంజాం సత్తిబాబు సత్తిబాబు, కంగల బుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగానికి ఉపాధి హామీ పథకం అనుసంధానించడం శుభ పరిణామం: తోట ఓబులేసు



శతఘ్ని న్యూస్: సింగనమల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా, అటవీ పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా జనసేన సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తోట ఓబులేసు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం మరియు ఉద్యానవన సంబంధిత పనులకు అనుసంధానించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఆ హామీని పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే సంతకం పెట్టి అమలు చేయడం రైతులు మరియు కూలీలు చాలా సంతోషంగా భావిస్తున్నారని తోట ఓబులేసు తెలియజేశారు.

## ఉద్యాన పంటలకు ఉపాధి హామీ అనుసంధానంపై హర్షవ్యక్తం చేసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: సింగనమల, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తో పాటు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ & రూరల్ వాటర్ సప్లై శాఖ, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ డెవలప్మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అధినేతకు నార్పల జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన వెంటనే గతంలో ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీలలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన పంటలకు అనుసంధానం చేసే ఫైల్ పై తొలి సంతకం చేయడం ఆనందాన్ని కల్గించిందన్నారు గతంలో అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకొని మరణించిన కౌలు రైతుల కుటుంబాలకు తన సొంత డబ్బులతో ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున అందించి మేమున్నామంటూ భరోసాను కలిపించారు. ఇప్పుడు ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, వ్యవసాయ రంగం పట్ల తనకున్న చిత్తశుద్ధిని మరొక్కసారి నిరూపించుకున్నారని కార్యకర్తలు, రైతులు హర్షవ్యక్తం చేశారు. ఉద్యాన పంటలు పండించే రైతులకు పెట్టుబడి వ్యయంతో పాటు కూలీలా కొరత తగ్గడం వలన ఎక్కువ మంది ఉద్యాన పంటలను సాగు చేయడానికి ఆసక్తిని చుపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల భాస్కర్, పొన్నతోట రామయ్య, పైక్ రహంతుల్లా, వినోదం నారాయణ స్వామి, ఉట్టి నరసింహులు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన వీరఘట్టం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్ మత్స పుండరీకం, క్రియాశీలక సభ్యుడు గోడబ మహేష్ లు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని కలిశారు. అనంతరం మత్స పుండరీకం మనోహర్ కి గత ప్రభుత్వం (రేషన్ వాహనం ) బియ్యం బండిని కూటమి ప్రభుత్వం కొనసాగించి మొదట పదిహేను రోజులు రేషన్ పంపిణీ చేసి తరువాత పదిహేను రోజులు రైతు భరోసా కేంద్రంకి అనుసంధానం చేసి రైతుల ఇంటికి ఎరువులు విత్తనాలు తీసుకువెళ్ళే విధంగా ఉచిత రవాణా కోసం వినియోగించే విధంగా మార్పులు చేయాలని కోరారు. ఈ విధంగా చేయడం వలన రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని సూచించారు. అదేవిధంగా రేషన్ పంపిణీలో గత ప్రభుత్వం బియ్యం మాత్రమే ఇచ్చేది, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం బియ్యం, కందిపప్పు, పంచదార, మంచి నూనె, చింతపండు, గోదుమలు, రాగిపిండి, బెల్లం, కోడిగుడ్లు ఇస్తే బాగుంటుందని. ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి మత్స పుండరీకం, గోడబ మహేష్ లు వినతిపత్రం సమర్పించారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 21 జూన్  2024







## సచివాలయానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాల బహుకరణ

శతఘ్ని న్యూస్: తిరుపతిలో మొట్టమొదటగా అర్బన్ పరిధిలోని 6వ డివిజన్ సచివాలయంలో జనసేన–టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను 6వ డివిజన్ సచివాలయం 6/2 అడ్మిన్ సెక్రటరీకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు చిన్నబాబు జనసేన రాష్ట్ర పి.ఏ.సి కార్యదర్శి ఆకేపాటి సుభాషిని జనసేన డివిజన్ అధ్యక్షులు కాకర్ల హేమంత్ టిడిపి నాయకులు హర్షద్, ప్రసాద్, మహాలక్ష్మి, జనసేన డివిజన్ అధ్యక్షులు పురుషోత్తం, సాయి కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## సచివాలయంలో జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి సమావేశం



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్.డి.ఏ జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కుసుంపురం గ్రామంలో జరగబోయే భవిష్యత్ కార్యక్రమాలు, సమస్యలు పరిష్కరణపై కవిటి మండలం కుసుంపురం గ్రామంలో సచివాలయంలో ఉమ్మడి సమావేశంలో భాగంగా పంచాయతీలో ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించే విధంగా కృషి చేయాలని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో కుసుంపురం గ్రామ సచివాలయ ఉద్యోగులు, కుసుంపురం గ్రామ పంచాయతీ ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


## కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపిన యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, ఎన్డీఏ కూటమి ఎం.పి అభ్యర్థిగా ఎన్నికలలో విజయకేతనం ఎగురవేసి కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన భూపతిరాజు శ్రీనివాస వర్మని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి ఆహ్వానం

శతఘ్ని న్యూస్: తిరుపతి, జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలకు అనుబంధంగా కార్మిక సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. కావున కార్మిక శ్రేయస్సు కోసం జనసేన పార్టీ అనుబంధంగా కార్మిక యూనియన్ గా త్వరలో ఆవిర్భవించబోతున్న “జనశక్తి ట్రేడ్ యూనియన్  కౌన్సిల్ సర్వసభ్య సమావేశము 23-06-2924 ఆదివారము ఉదయం 10గంటలకు తిరుపతి పట్టణం, తిరుచానూరులోని గాయత్రి రెసిడెన్సీలో జరుగును. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే మరియు జిల్లా జనసేన నాయకులు హాజరు కానున్నారు. కావున జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఉద్యోగులు మరియు యూనియన్ లో సభ్యులుగా చెరదలిచిన ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు అళహరి సుధాకర్ మరియు వ్యవస్థాపకులు తోకల అశోక్ కుమార్ తెలిపారు.




## జనసేన విజయం ప్రతి ఇంటి వేడుక





శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్, బివి నగర్, నాగిశెట్టి మురళీకృష్ణ వారి బంధుమిత్ర సపరివారంగా జనసేన విజయాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నరకాసుర వధ జరిగినప్పుడు దీపావళి పండుగ రోజు పండుగను ప్రజలంతా ఎంత ఆనందోత్సాహాలతో జరుపుకున్నారో జనసేన విజయం తర్వాత కూడా ప్రతి ఇంట ఆంధ్రలో ఇదే ఆనందోత్సవాలతో పండగ జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత వేడుకగా నిర్వహించిన నాగిశెట్టి మురళీకృష్ణకు అభినందనలు తెలుపుతూ రానున్న జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని పటిష్టపరిచేందుకు భాగస్వామి కావాలని కోరారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 21 జూన్ 2024




## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి కీర్తన



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా మరియు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, గ్రామీణ తాగునీటి సరఫరా, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి కీర్తన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయడం హర్షనీయం



శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన వబ్బిన సత్యనారాయణ



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ని శృంగవరపు కోట నియోజకవర్గం ఇంఛార్జి వబ్బిన సత్యనారాయణ (సత్తిబాబు) విజయవాడలో వారి క్యాంప్ ఆఫీస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కందులకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభినందనలు



శతఘ్ని న్యూస్:విజయవాడ, టూరిజం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల దుర్గేష్ కి రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభినందనలు తెలియజేసారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన వేగుళ్ళ లీలాకృష్ణ



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ ను మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ విజయవాడలోని పవన్ క్యాంప్ కార్యాలయంనందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామోజీరావు మృతి తీరనిలోటు: డాక్టర్ దానేటి శ్రీధర్



శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం, ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నాగవలి హోటల్ లో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రామోజీరావు సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ మాట్లాడుతూ జర్నలిజంలో నూతన ఒరవడిని ప్రవేశపెట్టిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. తెలుగు పాత్రికేయతకు రామోజీరావు విశ్వసనీయత జోడించారని, మీడియా రంగానికి ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఎన్నో రంగాల్లో ఆయన వ్యాపార సంస్థలను ఆరంభించి నిజాయితీకి మారుపేరుగా సంస్థలను నడిపారని ప్రశంసించారు. ఆయన నడిచిన మార్గం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాతలను అభినందించారు.

## ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయడం హర్షనీయం



శతఘ్ని న్యూస్: సింగనమల, ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసినందుకు, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మించినందుకు సింగనమల నియోజకవర్గ ఇంచార్జ్ సాకే మురళి కృష్ణ, అనంతపురం జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ సింగనమల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సాకే మురళి కృష్ణ, జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నిన్న ఆయన క్యాంప్ ఆఫీసులో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గ్రామీణ అభివృద్ధికి సంబంధించి ఉద్యానపంటలకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానిస్తూ మొదటి సంతకం మరియు గిరిజన ప్రాంతాల్లో పంచాయతీ భవనాలు నిర్మించడానికి రెండవ సంతకం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు ఉప ముఖ్య మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే సంతకం చేయడం ఒక రైతుబిడ్డగా గర్విస్తున్నామని తెలియజేస్తున్నాము ఉద్యాన పంటలకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించినందుకు పవన్ కళ్యాణ్ కి రైతులందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాముని అన్నారు.

## రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వద్రాణం హరిబాబు



శతఘ్ని న్యూస్: గన్నవరం ఎయిర్ పోర్ట్ లో బందర్ శాసనసభ్యులు మరియు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, గుడివాడ గన్నవరం నియోజకవర్గాల పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ సూర్యం తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 21 జూన్ 2024




# అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన జనసేన నేత గునుకుల కిషోర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు నగరం, బర్మశాలగుంటలో జనసేన నేత గునుకుల కిషోర్ అగ్నిప్రమాద బాధితులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మట్లాడుతూ ఈ సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ ఘటనలో మరణించిన వికలాంగ మహిళ కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరి నిర్లక్ష్యం చేయకుండా తక్షణ సహాయం కింద కుటుంబానికి రూ15000 రూపాయలు అలాగే మరణించిన వికలాంగ మహిళకు 50 వేల రూపాయలు తక్షణ సహాయం తెలుగుదేశం నాయకులు అజీజ్ భాయ్ చే పొంగూరు నారాయణ అందించి తన బాధ్యతను నిర్వర్తించారు. నెల్లూరు సిటీ రెవెన్యూ అధికారులు కూడా స్పందించి ఒక్కో కుటుంబానికి ఎనిమిది వేల రూపాయలు, నిత్యావసర సరుకులు అందించారు. స్థానికులను ప్రాణాలకు తెగించి కాపాడిన చంద్ర అభినందనీయులు. వీరందరికీ కమ్యూనిటీ హాల్ నందు బస ఏర్పాటు చేసి ఆహారం, నీరు సహాయం తెలుగుదేశం జనసేన నాయకులు సమకూరుస్తున్నారు. ఇంట్లో మొత్తం సామాన్లు కాలిపోయి దాదాపుగా బాదితలు అందరూ రోడ్డున పడ్డారు. ప్రభుత్వం తరఫున వీరికి అందాల్సిన ఆర్థిక సహాయం అంతా కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పిలిచి మరీ ఇస్తానన్న పొంగూరు నారాయణ. కచ్చితంగా ఇల్లు ఇచ్చి వీరిని ఆదుకునే విధంగా జనసేన-తెలుగుదేశం నాయకులు ప్రయత్నిస్తారని తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి సుంకర కృష్ణవేణి



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమ్యుక్త కార్యదర్శి శ్రీమతి సుంకర కృష్ణవేణి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు మీద అన్నదానం



శతఘ్ని న్యూస్: హుజూర్నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలంలో గల సాయిబాబా ఆలయం పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా మరియు పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా నేరేడుచర్ల మరియు గరిడేపల్లి జనసైనికులు కలిసి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు రవిబాబు, మరియు నేరేడుచర్ల జనసైనికులు కోమ్మరాజు శ్రీను, అనిల్ నాయుడు, చందు , సాయి చరణ్, సాయి, వాసు నాయుడు, ప్రసాద్, భాను, గరిడేపల్లి జనసైనికులు నరసింహ చారి, నరేష్ సతీష్, కరుణాకర్. శివ,అంజి. వీరబాబు మరియు జనసైనికులు భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం హర్షనీయం



శతఘ్ని న్యూస్:గుంతకల్, నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవం, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సమయస్ఫూర్తితో ఆంధ్రరాష్ట్రంలో ఎన్. డి.ఏ కూటమి అద్భుత విజయం మరియు గుంతకల్ నియోజకవర్గంలో గుమునూరు జయరాం శాసనసభ్యునిగా మరియు అనంత పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠని వారి ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో పామిడి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నిస్వార్థ జనసైనికులు సత్కరించారు. అనంతరం వాసగిరి మణికంఠ నాయకులు, రైతులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయంతో, ప్రజలందరికీ చీకటి రోజులు తొలగిపోయి అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకునే రోజులు వచ్చాయని అందుకు ఉదాహరణ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేస్తూ తీసుకున్న నిర్ణయం చాలా గొప్ప నిర్ణయం అని భవిష్యత్తులో గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు ఆయన సారథ్యంలో అద్భుతంగా పనిచేసి పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారంతో ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## కేంద్రమంత్రి పెమ్మసానికి అపూర్వస్వాగతం పలుకుదాం: ప్రతినిధి ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి గుంటూరు నగరానికి విచ్చేస్తున్న గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కు ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వద్ద నున్న టోల్ ప్లాజా నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అక్కడినుంచి జాతీయ రహదారి మీదుగా గుంటూరు ఆటో నగర్, ఆర్టీసీ బస్టాండ్, జిన్నా టవర్ సెంటర్, హిందూ కళాశాల కూడలి, ఏసీ కళాశాల, శంకర్ విలాస్ ఫ్లై ఓవర్, లాడ్జీ సెంటర్, అమరావతి రోడ్డు మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ కు చేరుకుంటుందన్నారు. తన రాజకీయ అరంగేట్రంలోని తొలి అడుగుతోనే పెమ్మసాని నవశకానికి నాంది పలికారన్నారు. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరువకుండా మాతృభూమి రుణం తీర్చుకునేందుకు పెమ్మసాని ప్రజా జీవితంలోకి రావటం ఎంతో ముదావహం అన్నారు. రాజకీయ రంగ ప్రవేశానికి ముందే ప్రజల జీవన విధానంపై, పార్లమెంట్ పరిధిలో నెలకొన్న సమస్యలపై పూర్తి స్థాయిలో ఆయన అధ్యయనం చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలతో ప్రధానంగా పేద, సామాన్య ప్రజలతో మమేకమయారన్నారు. ప్రజలు మౌళిక సదుపాయాలు కూడా అందక పడుతున్న ఇబ్బందులను గమనించారన్నారు. ఈ క్రమంలో కనీస సదుపాయాల రూపకల్పనలో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం సంతోషకరమన్నారు. విద్య, వైద్యంపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యుడిగానే కాకుండా కేంద్రమంత్రిగా పెమ్మసాని లాంటి నాయకుడు దొరకటం గుంటూరు జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆళ్ళ హరి అన్నారు.

## మండలి బుద్ధప్రసాద్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వడ్రాణం మార్కండేయ బాబు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ని అయన స్వగృహంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు మరియు జిల్లా నేతలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయటం జరిగినది. అనంతరం మార్కండేయ బాబుని కూడా మండలి బుద్ధప్రసాద్ సత్కరించినారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు జిల్లా కార్యదర్శి మత్తి భాస్కరరావు, గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, గుంటూరు పట్టణ కార్యదర్శి కలగంటి త్రిపుర కుమార్, 6వ డివిజన్ అధ్యక్షులు దళవాయి భార్గవ్ కుమార్, రైతు నాయకులు నారిశెట్టి కృష్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు.